క్లుప్తంగా

దళితబంధు లబ్ధిదారులకు న్యాయం చేయాలి



కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళితబంధు లబ్ధిదారులు

నూతనకల్‌ : రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత దళితబంధు లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా శాసనసభలో చర్చించి నిధులు విడుదల చేయాలని బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌కు మండల బీఆర్‌ఎస్‌ నాయకులు గురువారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్‌, దళిత బంధు లబ్ధిదారులు బత్తుల విజయ్‌కుమార్‌, కొచ్చెర్ల బాబు, ఉప్పలయ్య, గాంధీ, జోష్‌, బచ్చలకూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలం పరిశీలన



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఈ నెల 16న జరిగే కాంగ్రెస్‌ పార్టీ కృతజ్ఞత సభ ఏర్పాట్లను సూర్యాపేట డీఎస్పీ రవి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, పార్కింగ్‌ నిర్వహణ తదితర పనులను పరిశీలించారు.

ముందస్తు హోలి వేడుకలు



రంగులు చల్లుకుంటున్న విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం హోలి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగులు చల్లుకున్నారు.

నెమ్మికల్‌ ఇంటర్‌ కళాశాలకు ఐదుగురు లెక్చరర్లు

ఆత్మకూర్‌ (ఎస్‌) : మండల పరిధిలోని నెమ్మికల్‌ ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో గురువారం ఐదుగురు లెక్చరర్లు జాయిన్‌ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లెక్చరర్‌ పోస్టులను భర్తీ చేయడంతో జూనియర్‌ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో ఆయా సబ్జెక్ట్‌ లెక్చరర్లు జాయిన్‌ అయ్యారు. పంది అమల, తండు వెంకటేశ్వర్లు, పొట్టిపాక శ్రావణి, నిమ్మల లింగయ్య, గానెర్ల సైదాచారిలు కళాశాలలో ప్రిన్సిపాల్‌ గుణగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన లెక్చరర్లను అధ్యాపక బృందం శాలువాలతో సన్మానించారు.

సంయుక్త కిసాన్‌ మోర్చా నాయకుల అరెస్ట్‌ అక్రమం

భానుపురి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్‌ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి రద్దు చేసినప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎస్‌కేఎం భాగస్వామ్య సంఘాల నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సంయుక్త కిసాన్‌ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్‌ కుమార్‌, వరికుప్పల వెంకన్న, మట్టిపల్లి సైదులు, నల్లెడ మాధవరెడ్డి, నారబోయిన వెంకట్‌ యాదవ్‌ ఉన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



కేక్‌కట్‌ చేస్తున్న నాయకులు

తుంగతుర్తి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్‌, గోపగాని శ్రీనివాస్‌, అంగోతు నరేష్‌, ఈరోజీ, రమేష్‌, సాయికిరణ్‌, వెంకటేష్‌, వెంకన్న, మల్లికార్జున్‌ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ అధ్యక్షుడిగా అశోక్‌

నూతనకల్‌ : యడవెల్లి గ్రామ కాంగ్రెస్‌ అధ్యక్షుడిగా గాజుల అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నిర్వహించిన గ్రామ కాంగ్రెస్‌ పార్టీ సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిపారు. ఉపాధ్యక్షుడిగా కారింగుల రవితో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిధులు లేక.. నిర్వహణ సాగక

- రైతు వేదికలకు 31నెలలుగా రాని నిర్వహణ నిధులు
- సరైన వసతులు లేక రైతులు, అధికారులకు తప్పని ఇబ్బందులు



తిమ్మాపురంలోని రైతు వేదిక

అర్వపల్లి : నిధులు లేక, నిర్వహణ లేకపోవడంతో రైతువేదికలు అలంకారప్రాయంగా మారాయి. 31 నెలల నుంచి రైతు వేదికలకు నిర్వహణ డబ్బులు రాని పరిస్థితి నెలకొంది. దీంతో నిర్వహణ భారమంతా ఏఈఓలపైనే పడుతోంది. తుంగతుర్తి నియోజకవర్గంలోని 6మండలాల్లో 17రైతువేదికలను 2021లో ఏర్పాటు చేశారు. అందులో తుంగతుర్తి మండలంలో 3, తిరుమలగిరి మండలంలో 2, జాజిరెడ్డిగూడెం మండలంలో 2, నూతనకల్‌ మండలంలో 4, నాగారం మండలంలో 3, మద్దిరాల మండలంలో 3 చొప్పున రైతు వేదికలను నిర్మించారు. అయితే ఈ వేదికలలో అవసరమైన సిబ్బందిని నియమించలేదు. కనీసం అటెండర్లు కూడా లేకపోవడంతో ఏఓలు, ఏఈఓలే నిర్వహణ చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేదికను శుభ్రం చేయడం, మంచినీరు, విద్యుత్‌ సరఫరా తదితర వాటిని వీరే చూస్తున్నారు. నిర్వహణ లేకపోవడంతో మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్వహణ నిధులను విడుదల చేసి వేదికల్లో కనీస వసతులు కల్పించాలని, సిబ్బందిని నియమించాలని రైతులు కోరుతున్నారు.

నిధులు విడుదల చేయాలి



“ రైతు వేదికలకు నిర్వహణ నిధులను వెంటనే విడుదల చేయాలి. కొన్నేళ్లుగా ఈ నిధులు లేకపోవడంతో రైతు వేదికలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రైతులు వెళ్తే కనీస వసతులు లేని పరిస్థితి నెలకొంది.

\- శ్రీనివాస్‌, రైతు సంఘం నాయకుడు

సీపీఐ ఎమ్మెల్సీకి ఆత్మీయ సన్మానం



నెల్లికంటి సత్యంను సన్మానిస్తున్న నాయకులు

భానుపురి : ఎమ్మెల్యే కోటాలో సీపీఐ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంనకు సూర్యాపేట జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు గురువారం హైదరాబాద్‌లో ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్‌, బొమ్మగాని ప్రభాకర్‌, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, అనంతుల మల్లీశ్వరి, యల్లావుల రాములు, కేవీఎల్‌, ధూళిపాల ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్‌ యల్లొల యాదగిరి, ఉస్తేల నారాయణరెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, బూర వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ ప్రారంభం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల స్కూల్‌ యూనిఫాం కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని బీపీఎం ఆంజనేయులు గురువారం పారంభించారు. ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు, సీసీ రామయ్య, సీఎఫ్‌ నర్సింగ్‌, నర్మద తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు



జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌ రెడ్డి అసెంబ్లీలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని పలువురు కాంగ్రెస్‌ నాయకులు అన్నారు. కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో గురువారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే జగదీష్‌రెడ్డి శాసన సభ్యత్వాన్ని బర్తరఫ్‌ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్‌, నాయకులు పేరాల వీరేష్‌, జమ్మిలాల్‌, కందుకూరి అంబేద్కర్‌, కందుకూరి లక్ష్మయ్య, అబ్బాస్‌, గణేష్‌ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



అర్వపల్లి : సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



చివ్వెంల : సూర్యాపేట–ఖమ్మం రహదారిపై..

చివ్వెంల : ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సూర్యాపేట– ఖమ్మం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సుధాకర్‌రెడ్డి, శిగ వెంకటేష్‌ గౌడ్‌, రౌతు నర్సింహారావు, మిర్యాల గోవింద రెడ్డి, జటంగి నాగరాజు యాదవ్‌, భుక్యా నాగు నాయక్‌, రావిచెట్టు సత్యం పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అర్వపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌, బీఆర్‌ఎస్‌ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్‌, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిపై కాంగ్రెస్‌ ప్రభుత్వం విధించిన అక్రమ సస్పెన్షన్‌ ఎత్తివేయాలని గురువారం రాత్రి బీఆర్‌ఎస్‌ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్‌, దుర్గయ్య, గాజుల యాదగిరి, గోపగాని శ్రీను, నరేష్‌, ఈరోజీ, వెంకటేష్‌, సాయికిరణ్‌, మల్లేష్‌, మల్లికార్జున్‌, వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్‌ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట – జనగామ జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్‌ నాయకులు గురువారం రాత్రి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గుండగాని అంబయ్యగౌడ్‌, ఈరేటి అంజయ్య, కూరం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్‌, బండగొర్ల ఎల్లయ్య, చిప్పలపల్లి సోమయ్య, దోమల వెంకన్న, కోట సోమలింగం, దేవరకొండ మురళీ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



నాగారంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

వారబందీ విధానాన్ని రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

తుంగతుర్తి : వారబందీ విధానాన్ని రద్దు చేసి ఏప్రిల్‌ 15వ తేదీ వరకు నిరంతరాయంగా ఎస్సారెస్పీ నీటిని అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. వారబందీ విధానంతో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగరాజు, నర్సింహారెడ్డి, గాజుల మహేందర్‌, కత్తుల నరేష్‌, సత్యనారాయణ, ఉప్పుల లింగయ్య, రఫీక్‌, యాదగిరి, సాయి కృష్ణ, శ్రీనివాస్‌, సంక్రు నాయక్‌, లింగస్వామి, మహేష్‌, రమేష్‌, నవీన్‌ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, విద్యార్థుల రక్షణకు కృషి



మాట్లాడుతున్న షీటీం ఎస్‌ఐ నీలిమ

సూర్యాపేట : మహిళలు, విద్యార్థుల రక్షణకు జిల్లా పోలీస్‌ శాఖ కృషి చేస్తోందని షీటీం ఎస్‌ఐ నీలిమ అన్నారు. గురువారం సూర్యాపేట మండలం టేకుమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల రక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలన్నారు. పూర్వకాలం నుంచి సమాజంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. మనకు జన్మనిచ్చింది ఒక స్త్రీ అనే విషయాన్ని గుర్తుంచుకుని, స్త్రీకి ప్రాముఖ్యత ఇవ్వాలని, గౌరవించాలని చెప్పారు. మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్‌ హెచ్‌ఎం సలహా బేగం, రూరల్‌ పోలీస్‌ స్టేషన్‌ ఏఎస్‌ఐ రహిముద్దీన్‌, కానిస్టేబుల్‌ రవి, పోలీస్‌ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చివ్వెంల : సూర్యాపేటలో పీవై ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఏప్రిల్‌ 20న డ్రగ్స్‌పై నిర్వహించే అవగాహన సదస్సు కరపత్రాలను గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి భవాని, పడిదల శేఖర్‌, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి

నూతనకల్‌ : వడదెబ్బ నివారణకు ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి అన్నారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్‌ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వడదెబ్బ నివారణ కోసం గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పోస్టాఫీస్‌, ఫీల్డ్‌ అసిసెంట్లు, రేషన్‌ డీలర్ల వద్ద ఓఆర్‌ఎస్‌ ప్యాకెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ శరణ్‌నాయక్‌, కమ్యూనిటీ హెల్త్‌ ఆఫీసర్‌ వెంకట్‌రెడ్డి, ఏఎస్‌ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఓ శ్రీరాములు, సీనియర్‌ అసిస్టెంట్‌ రామచంద్రయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్‌ బి.హర్షవర్ధన్‌ అన్నారు. వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారుల టాస్క్‌ ఫోర్స్‌ సమావేశాన్ని నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మారయ్య, హెచ్‌ఈఓ బిచ్చు నాయక్‌, ఏఓ కృష్ణకాంత్‌, ఆర్‌ఐ జార్జిరెడ్డి, వైద్యసిబ్బంది విమలమ్మ, అరుణకుమారి, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ ప్రమీల, రామచంద్ర, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, రవీందర్‌ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : వేసవిలో ఎండలకు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి అమూల్య అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వడదెబ్బపై మండలస్థాయి అధికారుల టాస్క్‌ఫోర్స్‌ సమావేశం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు ఓఆర్‌ఎస్‌ ప్యాకెట్లను అందజేసి గ్రామాల్లోని ప్రజలకు, ఉపాధిహామీ కూలీలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్‌, తహసీల్దార్‌ అమీన్‌సింగ్‌, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, హెచ్‌ఈఓ తాడురి వెంకన్న, ఏపీఓ గుండు వెంకన్న, ఏఎస్‌ఎం పల్లవి, ఉబ్బని రఘుపతి, ఏలేటి శ్యాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తేజశ్రీ, పుష్ప, ఉమ, ఆశకార్యకర్త మంజుల పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



అర్వపల్లి : విజ్ఞాన్‌ స్కూల్‌లో స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు



పెన్‌పహాడ్‌ : సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో..



అర్వపల్లి : కోమటిపల్లి పాఠశాలలో..



మద్దిరాల : గుట్టకాడి తండాలోని పాఠశాలలో..



నాగారం : చంద్రారెడ్డినగర్‌ పాఠశాలలో..

పోరుబాటలో పాల్గొనాలి

పెన్‌పహాడ్‌: పోరుబాటలో ప్రజలు పాల్గొనాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో అధ్యాయన బృందాలు ఈ నెల 10 నుంచి 15వరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల17,18తేదీల్లో తహసీల్దార్‌ కార్యాలయాల ఎదుట సామూహిక దీక్షలు, 26న కలెక్టరేట్‌ ఎదుట ధర్నా ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, ఇరుగు రమేష్‌ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ఆత్మకూర్‌ (ఎస్‌) : ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత వచ్చేవరకు గ్రూప్స్‌ ఫలితాలు విడుదల చేయొద్దంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మండల కేంద్రంలో గురువారం నాలుగో రోజుకు చేరింది. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్‌ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ, ములకలపల్లి రవి మాదిగ, బత్తుల వెంకటరమణ మాదిగ, తిప్పర్తి గంగరాజు మాదిగ, మిరియాల చిన్ని మాదిగ, లక్ష్మణ్‌ మాదిగ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టకుండా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్షలు గురువారం మూడవ రోజుకు చేరాయి. దీక్షలో ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌ కందుకూరి సోమయ్య పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఎంఎస్‌ఎఫ్‌ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను, రవి, శ్రీకాంత్‌, మహేష్‌, వెంకన్న, చంద్రయ్య, రమేష్‌, సాయి పాల్గొన్నారు.

మద్దిరాల : ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చే వరకు ప్రభుత్వ నియామకాలను నిలిపేయాలని ఎమ్మార్పీఎస్‌ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి బాలయ్య డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్ష గురువారం రెండోవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో కోడిశాల లింగయ్య, చంప్ల, సత్తయ్య, విజయ్‌కుమార్‌, విజయ్‌ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



ఇంటింటి సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి డిమాండ్‌ చేశారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రజా సమస్యలపై ఈ నెల 26న చేపట్టే చలో కలెక్టరేట్‌ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం, మండల కన్వీనర్‌ దేవరకొండ యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్‌, కండె స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి

తిరుమలగిరి : ఎండిపోయిన వరి పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మండలం చింతలకుంట తండాలో గురువారం వరి పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్‌ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కదారు లింగయ్య, చిత్తలూరు సోమయ్య, కడెం లింగయ్య, శ్రీను, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఎండిన వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం అన్నారంలో ఎండిన వరిపంటలను పరిశీలించి, నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు గుండగాని రాములుగౌడ్‌, గాజుల యాదగిరి, గోపగాని రమేష్‌, దొంగరి శ్రీనివాస్‌, రాములు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : నాగారం మండలానికి చెందిన మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌ జి.సునీత తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాగ్‌లాగ్‌ సీట్ల ప్రవేశాల కోసం విద్యార్థులు ఈ నెల 31వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్‌ 20వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు.

ఆత్మకూర్‌ (ఎస్‌) : ఆత్మకూర్‌(ఎస్‌) మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్‌ బిల్‌ కిష్‌ జహాని గురువారం ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మార్కెట్‌ చైర్‌పర్సన్‌, డైరెక్టర్లకు సన్మానం

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌ ఎల్సోజు చామంతినరేష్‌, మార్కెట్‌ డైరెక్టర్లు రాపాక సోమేష్‌, గాదరబోయిన ఉప్పలయ్యలను గురువారం వ్యవసాయ మార్కెట్‌ కమిటీ కార్యాలయంలో అర్తి అసోసియేషన్‌, వ్యాపార ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్‌, సామ ఆంజనేయులు, శర్విరాల సుధాకర్‌, తాడిశెట్టి రమేష్‌, కృష్ణమూర్తి, పయ్యావుల వెంకన్న, గుండా ఈశ్వరయ్య, తీపిరిశెట్టి లక్ష్మణ్‌ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

నూతనకల్‌ : ప్రమాదాల నివారణకు గీత కార్మికులు శిక్షణ చర్యలు పాటించాలని కాటమయ్య రక్షణ కిట్ల రాష్ట్ర కోఆర్డినేటర్‌ బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాటివనంలో నూతనకల్‌, మద్దిరాల మండలాల పరిధిలోని 135మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్‌ జిల్లా అసిస్టెంట్‌ అధికారి గామయ్య, ఎక్సైజ్‌ కానిస్టేబుల్‌ ఇబ్రహీం, లక్ష్మి, నవీన్‌ పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో మోసం

మద్దిరాల : అబద్ధపు హామీలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్‌కుమార్‌ అన్నారు. గురువారం బీజేపీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిల్‌ రాష్ట్ర సభ్యుడు వంగూరి రమేష్‌, జిల్లా నాయకులు వద్దాణం యతిరాజరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జలగం అచ్చయ్యగౌడ్‌, చామకూరి లింగయ్య, విక్రమ్‌, ముత్తినేని రమేష్‌, వాసు, శ్రీహరి, తులసి ప్రశాంత్‌ పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన అభ్యర్థికి సన్మానం

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామానికి చెందిన కుంభం సోమయ్య–అండాలుల కుమారుడు కుంభం విక్రం గ్రూప్‌ 2లో రాష్ట్ర స్థాయిలో 170వ ర్యాంక్‌ సాధించారు. అతడిని గురువారం గ్రామ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు జానోతు హుస్సేన్‌, ప్రొఫెసర్‌ పి.వై. రమేష్‌, పుప్పాల సోమశేఖర్‌, మంత్రిపల్లి సందీప్‌, పుప్పాల సంతోష్‌ పాల్గొన్నారు.

ఘనంగా ఏక్‌ భారత్‌ శ్రేష్ఠ భారత్‌ వేడుకలు

పెన్‌పహాడ్‌ : అనాజీపురం పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో ఏక్‌ భారత్‌ శ్రేష్ఠ భారత్‌ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్రానికి సంబంధించిన వివిధ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం హోళీ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ కోడి లింగయ్య, వైస్‌ ప్రిన్సిపాల్‌ గురుచరణ్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నాగారం : గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్‌ కమిటీ వైస్‌చైర్మన్‌ చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మాచిరెడ్డిపల్లిలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకట్‌ రెడ్డి, కడియం పరమేశ్వర్‌, యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్‌, పిన్నమరెడ్డి సోమిరెడ్డి, వడ్డే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నాగారం : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్‌ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌ పార్టీ మండల, గ్రామశాఖ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. శాంతినగర్‌ గ్రామానికి చెందిన జేరిపోతుల సంపత్‌ను కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్‌ చేసినట్లు తెలిపారు.